సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 8 । అక్టోబర్ । 2023

రూ.20 లక్షల నగదు పట్టివేత



సంతోష్‌నగర్: వాహనాల తనిఖీల్లో రూ.20 లక్షల నగదు స్వా . ధీనం చేసుకున్న సంఘటన ఐ.ఎస్.సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్. మల్లేష్ కథనం మేరకు.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీఎంఆర్‌ఎల్ ఎక్స్ రోడ్డులో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నుంచి ఎల్‌బీనగర్ వెళుతున్న క్యాబ్‌ను ఆపి అందులో ప్రయాణిస్తున్న విఠల్, నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్‌లను తనిఖీ చేయగా... వారి వద్ద రూ.20 లక్షలు లభ్యమయ్యాయి. అందుకు సంబంధించిన ఆధారాలను చూపాలని కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా తాము 101 ఎకర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన వ్యక్తులమని చెప్పినా సరైన పత్రాలు లేనందున నగదును స్వాధీనం చేసుకుని ఐటీ అధికారులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.













రంగీల రాస్.. అదుర్స్

సంప్రదాయ దుస్తులు..దాండియా ఆటలు..డీజే పాటలు..అదిరేటి స్టెప్పులు..స్టాండప్ కామెడీ షోలతో అమ్మాయిలు అదరగొట్టారు. సోమాజిగూడలోని విల్లామేరీ మహిళా కాలేజీలో విద్యార్థినులు 'రంగీల రాస్' పేరుతో శనివారం మినీ నవరాత్రి వేడుకల్ని సందడిగా నిర్వహించారు. కాలేజీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ అనీ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో వచ్చిన నిధులను అనాథ పిల్లల చదువులకోసం వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఫిలోమినా, సెక్రటరీ చిన్నమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ రేవతీదేవి పాల్గొన్నారు. – పంజగుట్ట

ప్రేయసినీ చంపేశాడు!

2019లోనూ ఓ హత్య చేసిన రాజేష్ గణేష్

- దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం
- తుకారాంగేట్ పోలీసుస్టేషన్ పరిధిలో ఘటన
- తాజాగా సినీ నిర్మాత అంజిరెడ్డి కేసులో అరెస్టు
- నార్త్ జోన్ డీసీపీని కలిసిన నాటి బాధితులు
- ఆ కేసు విచారణపై దృష్టి పెట్టాలంటూ విజ్ఞప్తి



రాజేష్, మౌనిక (ఫైల్ ఫొటో)

సాక్షి, సిటీబ్యూరో: పద్మారావునగర్‌లోని ఇంటిపై కన్నేసి, దాన్ని కాజేయడం కోసం యజమాని అయిన సినీ నిర్మాత అంజిరెడ్డిని కిరాయి హంతకులతో దారుణంగా హత్య చేసి అరెస్టైన రాజేష్ గణేష్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతగాడు 2019లో డబ్బు కోసమే తన ప్రేయసి మౌనికను హత్య చేసి కటకటాల్లోకి చేరాడు. నార్త్‌జోన్‌లో ఉన్న తుకారాంగేట్ ఠాణా పరిధిలో నమోదైన ఈ కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉంది. శనివారం డీసీపీ చందన దీప్తిని కలిసిన హతురాలి కుటుంబీకులు ఆ కేసు విచారణ త్వరగా ముగిసేలా చూడాలని, రాజేష్ నుంచి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

చెన్నై నుంచి వచ్చి అక్వేరియం దుకాణం ఏర్పాటు...

రాజేష్ కుటుంబం కొన్నేళ్ల క్రితం చెన్నై నుంచి నగరానికి వలస వచ్చింది. గతంలో పార్శీగుట్ట శ్రీనివాస కాలనీలో నివసించింది. ఈ ప్రాంతంలోనే రాజేష్ అక్వేరియం దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాగించేవాడు. ఇతడికి 2014లో మహేంద్రహిల్స్‌లోని బాలబ్రాయ్ సొసైటీకి చెందిన ఆది మూలం మౌనికతో పరిచయం ఏర్పడింది. ఈమెకు తండ్రి లేదని, తల్లి, సోదరి మాత్రమే ఉన్నారని తెలుసుకున్న రాజేష్ ప్రేమ పేరుతో దగ్గర కావడంతో పాటు పెళ్లి ప్రస్తావన తీసుకువచ్చాడు. మౌనిక ఇంటికి వెళ్తూ ఆమె కుటుంబీకులకు దగ్గరయ్యాడు. తర్వాత తన వ్యాపార విస్తరణకు సహాయం చేయాలంటూ మౌనిక తల్లి పుష్పను కోరాడు. తన చిన్న కుమార్తె కాబోయే భర్త అనే ఉద్దేశంతో సహాయం చేయడానికి అంగీకరించిన ఆమె తన పెద్ద కుమార్తె వివాహం సమయానికి తిరిగి ఇవ్వాలంటూ షరతు విధించారు. దీనికి రాజేష్ అంగీకరించడంతో దఫదఫాలుగా రూ.15 లక్షలు రాజేష్‌కు అందించింది.

ఆ డబ్బు తిరిగి ఇవ్వమనడంతో కక్షకట్టాడు...

పుష్ప పెద్ద కుమార్తెకు 2019లో వివాహం నిశ్చయమైంది. దీంతో తమ నుంచి తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాల్సిందిగా పుష్ప తన కుమార్తె మౌనిక ద్వారా రాజేష్‌ను అడిగింది. ఈ విషయంపై మౌనిక–రాజేష్ మధ్య వాగ్వాదాలు మొదలయ్యాయి. దీంతో ఆమెను హతమార్చాలని రాజేష్ పథకం వేశాడు. 2019 మే 8న మౌనికకు ఫోన్ చేసిన ఇతగాడు ఆమె తల్లి పని నిమిత్తం, సోదరి ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్తున్నారని తెలుసుకున్నాడు. దీంతో తాను లంచ్ కోసం వస్తున్నానని చెప్పాడు. అలా వచ్చిన రాజేష్‌కు మౌనికకు మధ్య ఘర్షణ జరిగింది. ఇలాంటి అవకాశం కోసమే ఎదురు చూస్తున్న అతడు ఆమె తలపై దాడి చేసి చంపేశాడు. దీనిపై పుష్ప ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న తుకారాంగేట్ పోలీసులు రాజేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. తాను ఆ రోజు మౌనిక ఇంటికి వెళ్లి భోజనం చేసి కొద్దిసేపు ఉండి వచ్చేశానంటూ చెప్పిన రాజేష్ తన ప్రమేయం లేదంటూ తప్పించుకోవాలని చూశాడు. పోస్టు మార్టం రిపోర్టులో ఎలాంటి సందేహాలు లేవని, హత్య అనడానికి ఆధారాలు కూడా లేవంటూ రాజేష్‌ను అరెస్టు చేయకుండా వదిలేశారు. మౌనిక చనిపోయిన బాధ కూడా లేని అతగాడు ఆ వెంటనే మాట్రిమోనియల్ సైట్లలో పెళ్లి కుమార్తె కావాలంటూ యాడ్స్ కూడా ఇచ్చాడు. ఇవన్నీ చూసిన మౌనిక కుటుంబీకులకు అప్పటి వరకు అతడిపై ఉన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో ఆధారాల కోసం అన్వేషించడం ప్రారంభించారు.

మూడు రోజులకు దొరికిన ఆధారం...

ఈ కేసులో ఆధారాల కోసం పోలీసులకు పోటీగా మౌనిక కుటుంబీకులు ప్రయత్నాలు చేశారు. పుష్ప ఇంటికి కొద్ది దూరంలో ఉన్న సీసీ కెమెరా వీరికి కీలక ఆధారం అందించింది. హత్య జరిగిన రోజు సాయంత్రం 4 గంటలకే తాను మౌనిక వద్ద నుంచి వెళ్లిపోయానని రాజేష్ చెప్పుకొచ్చాడు. అయితే ఆ సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యాల ప్రకారం ఆ రోజు సాయంత్రం 6.30 వరకు రాజేష్ అక్కడే ఉన్నట్లు తేలింది. దీంతో పాటు ఇతర ఆధారాలను పోలీసులకు అందించారు. ఫోరెన్సిక్ రిపోర్టు సైతం మౌనిక తలపై ఆరు అంగుళాల బలమైన గాయం ఉందని, ఇది హత్యేనని తేల్చింది. వీటి ఆధారంగా అనుమానాస్పద మృతి కేసును హత్య కేసుగా మార్చి రాజేష్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో ఇతగాడు బెయిల్‌పై బయటకు రాగా...ప్రస్తుతం కేసు కోర్టు విచారణలో ఉంది.

రాజేష్‌కు శిక్షపడేలా చూడాలంటూ...

తాజాగా నిర్మాత అంజిరెడ్డి కేసులో రాజేష్ అరెస్టు అయిన విషయం తెలుసుకున్న మౌనిక కుటుంబీకులు శనివారం నార్త్‌జోన్ డీసీపీ చందన దీప్తిని కలిశారు. మౌనికను చంపిన రాజేష్‌కు వీలైనంత త్వరలో శిక్షపడేలా చూడాలని, అతడి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఓ హత్య కేసులో బెయిల్‌పై బయటకు తిరుగుతూ మరో క్రూరమైన హత్య చేసిన రాజేష్ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇతడి వ్యవహారాలను పూర్తి స్థాయిలో ఆరా తీస్తామని, కోర్టుకు నివేదించడం ద్వారా కేసు విచారణ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హతురాలి కుటుంబీకులకు హామీ ఇచ్చారు. అంజిరెడ్డి హత్య కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన రాజేష్‌తో పాటు సుపారీ హంతకులను తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకోవాలని గోపాలపురం పోలీసులు నిర్ణయించారు. దీనికి అనుమతి కోరుతూ సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

ఆ సెగ్మెంట్లపై ప్రత్యేక నిఘా

ఓటర్లు ఐదు లక్షల కంటే ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై దృష్టి

- భారీగా నిధుల వరద పారనుందని అంచనా
- నిరోధానికి పకడ్బందీ చర్యలు



ఐదు లక్షలకు పైగా ఓటర్లున్న నియోజకవర్గాలివీ...

- శేరిలింగంపల్లి (6,98,133 మంది ఓటర్లు)
- కుత్బుల్లాపూర్ (6,69,361 ఓటర్లు)
- ఎల్‌బీనగర్ (5,66,866 ఓటర్లు)
- మహేశ్వరం(5,17,316 ఓటర్లు)
- రాజేంద్రనగర్ (5,52,455 ఓటర్లు)
- మేడ్చల్ (5,95,536 ఓటర్లు)
- ఉప్పల్ (5,10,345మంది ఓటర్లు)
- మల్కాజిగిరి నియోజకవర్గంలో ఐదు లక్షల కంటే కాస్త తక్కువగా 4,69,078 మంది ఓటర్లున్నారు.

సాక్షి, సిటీబ్యూరో: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం, ధన ప్రవాహం, డ్రగ్స్ సరఫరా కట్టడికి పటిష్టమైన పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకుగాను వివిధ విభాగాలతో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలోనే ఓటర్ల సంఖ్య అత్యధికంగా.. ఐదు లక్షల కంటే ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో డబ్బు, మద్యం ప్రవాహం కూడా ఎక్కువే ఉంటుంది కనుక..వాటిపై స్పెషల్ నిఘా వేయనున్నట్లు తెలుస్తోంది.

గత ఎన్నికల్లో సైతం ఆ నియోజకవర్గాల్లో అధిక మొత్తంలో ధనం, మద్యం ప్రవాహం జరిగినట్లు గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి అందుకు తావులేకుండా అడ్డుకట్ట వేయాల్సిందిగా సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఉన్న, జీహెచ్ఎంసీ పరిధిలోకొచ్చే సదరు అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రత్యేక నిఘా ఉండనుంది. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సైతం సదరు నియోజకవర్గాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో సదరు నియోజకవర్గాల్లో డ్రగ్స్, మద్యం,డబ్బు పంపిణీ నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోనున్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్, లిక్కర్ సరఫరా నియంత్రణకు శివార్లలోని పెద్ద అంబర్‌పేట, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ ఆపరేషన్లు నిర్వహించాల్సిందిగా కూడా ఉన్నతాధికారులు సంబంధిత అధికారులకు ఇప్పటికే సూచించారు.

12 గంటలపాటు ప్రశ్నల వర్షం!

బంజారాహిల్స్ సీఐ, ఎస్ఐ, హోంగార్డులను విచారించిన ఏసీబీ

- పబ్ యజమానిని రప్పించి వివరాల సేకరణ

బంజారాహిల్స్: పబ్ యజమానిని మామూళ్ళ కోసం పీడించి వేధించిన ఘటనలో ఏసీబీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్‌రెడ్డి, హోంగార్డు హరిని శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 12 మంది సభ్యులతో కూడిన ఏసీబీ బృందం ప్రశ్నించింది. పలు రికార్డులను, ఫోన్ కాల్, వాట్సాప్ రికార్డులు వారి ముందే పరిశీలించారు. శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి శనివారం రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు ఏకధాటిగా వీరిపై ప్రశ్నలు వర్షం కురిపించారు. తనను వేధిస్తున్నట్లు ఆరోపించిన బంజారాహిల్స్‌లోని రాక్ క్లబ్ పబ్ యజమానిని అర్ధరాత్రి ఒంటిగంటకు స్టేషన్‌కు పిలిపించారు. గత శనివారం పబ్ నుంచి తనను ఎలా తీసుకొచ్చింది, ఎలా నిర్బంధించింది పబ్ యజమాని లక్ష్మణ్ రావు ఏసీబీ అధికారులకు పూసగుచ్చినట్లుగా వివరించారు. అకారణంగా తనను పబ్‌నుంచి తీసుకొచ్చారని, అంతకు కొద్ది రోజుల ముందు నుంచే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని చాటింగ్ వివరాలను ఆధారాలతో సహా ఏసీబీకి అందజేశారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. సీఐ నరేందర్, ఎస్ఐ నవీన్‌రెడ్డి వాట్సాప్ మెసేజ్‌లతో పాటు వాట్సాప్ కాల్స్ వివరాలను కూడా అధికారులు తెప్పించి..వారి ముందే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఈ ముగ్గురినీ ఏసీబీ కార్యాలయానికి తరలించి 41ఏ నోటీసులు అందజేశారు. ఈ నెల 9వ తేదీన తదుపరి విచారణకు హాజరుకావాల్సిందిగా సూచించారు. అక్కడి నుంచే సీఐతో పాటు ఎస్ఐ క్యాబ్‌లు బుక్ చేసుకొని తమ ఇళ్లకు వెళ్ళిపోయారు.

మొదలైన పైరవీలు..

బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌పై ఏసీబీ ఆరోపణలు రావడంతో దాదాపు ఆయనను పదవి నుంచి తొలగించడం ఖాయంగా కనిపిస్తున్నది. అప్పుడే ఈ పోస్టు కోసం కొందరు సీఐలు పైరవీలు మొదలు పెట్టారు. సమర్థుడైన అధికారిని రాజకీయాలతో సంబంధం లేకుండా పోస్టింగ్ ఇవ్వాలని ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు సమాచారం. రాజకీయ ప్రలోభాలతో స్టేషన్ పరువు ప్రతిష్టలు దిగజారుతున్నట్లుగా అధికారులకు భారీగా ఫిర్యాదులు అందాయి. రాజకీయ నాయకుల ప్రమేయంతో పోస్టింగ్‌లు దక్కించుకుంటున్న సీఐలు తమను ఎవరూ ఏమి చేయలేరనే ధీమాతో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నట్లుగా నిఘా వర్గాల నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో బంజారాహిల్స్ పోస్టింగ్ నేరుగా ఇవ్వాలని, రాజకీయ నాయకులకు తలొగ్గద్దని భావిస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు సీనియర్ ఇన్‌స్పెక్టర్లు ఇక్కడికి వచ్చేందుకు పోలీసు అధికారులతోనే పైరవీ చేస్తున్నట్లు సమాచారం.

బీఆర్‌ఎస్ పాలనలోనే ముస్లింల సంక్షేమం



అనీస్- ఉల్-గుర్బా భవనాన్ని ప్రారంభించిన మంత్రి మహమూద్ అలీ తదితరులు

హోం మంత్రి మహమూద్‌అలీ

సాక్షి, సిటీబ్యూరో: బీఆర్ఎస్ పాలనలోనే ముస్లింలకు న్యాయం జరుగుతుందని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. శనివారం నాంపల్లిలో పునర్నిర్మించిన అనీస్- ఉల్-గుర్బా అనాథ శరణాలయం నూతన భవన సముదాయం ప్రారంభం, హజ్ హౌస్‌లో నార్త్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన మౌజం–ఇమామ్ గౌరవ వేతనం ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలోని పాలక పక్షాలు ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధిని విస్మరించారని, తెలంగాణ ఏర్పాటు అనంతరం బడ్జెట్‌లో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేసి సుమారు 25 పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. హజ్ యాత్రికులకు వసతితో పాటు మిగతా సమయంలో ముస్లిం మహిళలు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం కోసం హజ్‌హౌస్ నార్త్ బ్లాక్‌కు ప్రభుత్వం రూ. 23 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. నిజాం కాలం నాటి అనీస్ ఉల్ గుర్బా అనాథ శరణాలయాన్ని రూ.39 కోట్ల రూపాయలతో పునర్ నిర్మించినట్లు మంత్రి చెప్పారు. అనాథలకు వసతితోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ, ఆరోగ్య సంరక్షణ, కేజీ నుండి పీజీ వరకు విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎం శాసనసభ పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ, హజ్ కమిటీ చైర్మన్ సలీం, మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీక్ అన్సారీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీయుల్లా ఖాన్, సభ్యుడు బందగీ బాషా రియాజ్ ఖాద్రీ, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, మైనారిటీస్ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఉమర్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వెలుగుల్లో అనీస్- ఉల్-గుర్బా భవనం

సమష్టి కృషితోనే ఆర్టీసీ ప్రగతి



ఉత్తమ ఉద్యోగిని సత్కరిస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్, చిత్రంలో ఉన్నతాధికారులు

- త్వరలో కొత్తగా వెయ్యి బస్సులు
- అక్టోబర్ 15 నుంచి 'గ్రాండ్ ఫెస్టివల్' చాలెంజ్
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్

సుందరయ్య విజ్ఞానకేంద్రం: అందరి సమష్టి కృషితోనే తెలంగాణ ఆర్టీసీ ప్రగతి పథంలో నడుస్తుందని టీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. ప్రతి ఒక్కరు చాలెంజ్‌ను సమర్థవంతంగా స్వీకరిస్తున్నారని, ఇది అందరూ గర్వించదగ్గ విషయమన్నారు.

గత రాఖీ పౌర్ణమి చాలెంజ్‌లో రూ.22.65 కోట్లు వచ్చాయని చెప్పారు. శనివారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి, శ్రావణ మాసం చాలెంజ్ విజయవంతానికి కృషి చేసిన జోనల్ స్థాయి ఉత్తమ ఉద్యోగుల అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జనార్ మాట్లాడుతూ ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఉద్యోగులు చేసిన త్యాగాల వల్లనే దేశంలో ఎక్కడ లేని విధంగా టీఎస్ఆర్టీసీకి మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న తొమ్మిది డీఏలను విడుదల చేయడం జరిగిందని, ఒక్క డీఏ కూడా బకాయి లేదని, యాజమాన్యం ఉద్యోగుల గురించి కూడా ఆలోచిస్తుందని స్పష్టం చేశారు. గతంలో 776 కొత్త సూపర్ లగ్జరీ బస్సులు ప్రవేశపెట్టామని, వచ్చే నవంబర్, డిసెంబర్‌లలో కొత్తగా వెయ్యి బస్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వచ్చే దసరా, దీపావళి, సంక్రాంతి, క్రిస్మస్, కార్తీక మాసం, శబరిమల యాత్రలను పురస్కరించుకుని అక్టోబర్ 15 నుంచి జనవరి 26 వరకు గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌ను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ చాలెంజ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా 280 మంది ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఈడీలు పురుషోత్తమ్ నాయక్, వినోద్, మునిశేఖర్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల పాటు తాగునీటికి అంతరాయం

మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సరఫరా పథకం ఫేజ్–2లో గున్‌గల్ నుంచి సాహెబ్ నగర్ వరకు ఉన్న 2200 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపు లైనుకు రాగన్నగూడ వద్ద భారీ లీకేజీ ఏర్పడింది. దీంతో మరమ్మతులు చేపట్టారు. ఈ కారణంగా ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు ఫేజ్–2 డివిజన్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జలమండలి ఒక ప్రకటనలో తెలిపింది.

– సాక్షి, సిటీబ్యూరో

Education

■ 100% పాస్ గ్యారంటీతో అక్టోబర్ లో 10th, ఇంటర్ & జనవరిలో డిగ్రీ, పీజీ డిప్లొమా పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫెయిల్ అయినా రీకౌంటింగ్ ద్వారా పాస్, ఫైన్ తో అడ్మిషన్స్ కలవు. ఫోన్ 6305979755 [H-793404]

■ BA, B.Com, BSc, MA, M.Com, MSc, MBA, MCA, BLISC, MLISC Online Exams in December. Cont: 9502235920, 9440027497 [H-193216]

Real Estate

■ శంకర్‌పల్లి, చేవేళ్ళ, పరిగి, షాద్‌నగర్, శంషాబాద్, తాండూర్, మహబూబ్ నగర్, జడ్చర్లలలో ల్యాండ్స్ & ప్లాట్స్, విల్లాస్ అన్ని రకాల ప్రాపర్టీస్ అమ్మ / కొనబడును. సంప్ర॥ 9440571029 [Y-784275]

■ హైదరాబాద్ అన్ని ఏరియాల్లో ఫామ్ ల్యాండ్ కి 1సం॥నికే, ఓపెన్ ప్లాట్‌కి 2 సం॥లకే, ఇళ్ళు/అపార్ట్‌మెంట్స్‌కి 3సం॥లకే రెట్టింపు బైబ్యాక్ లీగల్ ఎం.ఓ.యు.తో Contact 9618246446 [HA-552]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును అతి తక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా పర్మిషన్ ప్లాన్స్ & GHMC పర్మిషన్స్ తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ 9676804219 [H-189297]

COMMERCIAL

■ Commercial Shops for Sale Total 670 sft. Semi Sellar 3 Shetturs Beside Citizen Co-operative Bank, BDL Road, Balapur X Road. Ph : 8309062095, 9491273901 [H-793402]

FARM HOUSE FOR SALE

■ 1.3 Acres Beautifully Developed Farm House with Container Houses, Swimmingpool & Servent Quarters 30km from ECIL. Ph : 8019536141 [H-189604]

FLAT FOR SALE

■ అమ్మడానికి ఫ్లాట్ ఆసిఫ్ నగర్ వద్ద 3వ అంతస్తులో 2BHK ఫ్లాట్, గాంధీ విగ్రహం ఎదురుగా, లిఫ్ట్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ఫోన్ : 9849261602 [HA-95247]

■ మల్లంపేట్ గ్రా. దుండిగల్ మం. మేడ్చల్-మల్కాజిగిరి జి. 2380చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అనిర్దేశ్యస్థలం వాటాతో - 3BHK ఫ్లాట్- ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా అమ్మబడును. సం. ఫోన్ : 7386623173 & 9440201771 [HA-10947]

■ Adibatla, Hyd,1BHK Flats Beside TCS ready to occupy 712 to 730 sft @ 28L to 35L. & Villas also @ tukku guda @ 2.5Cr. Ph: 9030262246. [HA-701]

■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam, Possession Within 6 Months Gated Community Modern Amenities Visit Model Flats Call: 9700554544 [H-193215]

■ Flat for Sale, Fully Furnished 3BHK -1600 SFT-North Facing, 2nd Floor, HitechCity - Shilparamam, Contact: 9989993111. [H-193310]

■ Risalabazar Near Bolaram Rly Station 3BHK Dlx Flats 1450 sft Ready to move. GHMC Approved. Ph: 9949221299 [HA-1927]

■ Neredmet, Near Ramakrishna Puram MMTS Rly Stn. 2&3 BHK DLX Flats, Occupation 1 Month, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865 [H-1769]

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ Malkajgiri, Neredmet X Rd, Madhuranagar, Flats 2 BHK 1075 sft, 3 BHK 1405 sft, 3 BHK 2200 sft, 3 BHK 1700 sft. Ready to Move 5500sft. Ph: 9247760198 [H-189601]

■ Two BHK, Two Bathrooms Flat 600 Square Feet, Safe Peaceful Location in Sindhi Colony Begumpet. Contact: 7337323742 [H-189300]

■ Chakripuram, ECIL, 3BHK, 1450Sft. E/F, N/F, Luxury Flats for Sale. Ready to occupy. Contact : 9866053685, 9949437555, 9392400065 [HA-1754]

■ New 3 BHK Flat, Ground Floor, E/F, 1887 Sft, Rs.2,05,00,000/- Banjara Hills. A to Z Real Estate Consultancy. Ph : 95421 56666 [V-5026]

HOUSE FOR SALE

■ బాలాజీ నగర్ యాప్రాల్ దగ్గర 360+40 చదరపు గజాల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 7671886273 [HA-14789]

■ Dammaiguda, Indept House, 2BHK 125Sq.yds, Semi Furnished, Developed Colony with Amenities, For Sale. Ph :9390401314, 9391122430. [HA-2097]

■ Independent House with 3 shutters 150 Sq.yrds at Shad nagar for sale Cont: 9299008929, 6304851467 [HA-95208]

■ Independent & Duplex Houses for Sale With all Amenities @ BDL Colony, Sri Sainagar Colony, Badangpet, Balapur. Ph : 7601052262 [H-788832]

■ 2 Villas Triplex at Kismatpur Gated Community with 274 Sq.yds Plot with Builtup 4143 Sft. with 4 Bedroom with Lift, E&W Facing constant MACI Realtors. Ph : 9866338060 [H-189423]

■ Dammaiguda, Raji Reddy Nagar, Opp: National Mart, Independent House G+1, 133 yds, S/F @ 1.15Cr. (Neg.) Ph: 9502253623 [H-189427]

■ 50 Lakhs, East Face, Indp. DLX, House 110, 120, 150, Sqyds for Sale at Rampally Village, Contact : 9392400065, 9391166354 [HA-1755]

LAND FOR SALE

■ సెమి కమర్షియల్ 244 గజాల ప్లాటు (40x55) మహేశ్వరం మండల హెడ్‌క్వార్టర్స్‌కు ఆనుకొని ఉన్నది ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చును. DTCP ఫైనల్ అప్రూవల్ గజం: 11 వేలు. Ph: 9966521191 [H-788384]

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు(మం), దైవాలరావూరు గ్రామంలో గల 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agri-Land) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323. [O-191625]

■ Sankarapalley Road 2nd Bit, Thangadapalley (V) Chevelle (M) 7 Acers Land, per Acer 2.65 Cr, Near RRR 2.5 km, Direct Owner Sale : ✆ 78936 60087 [B-2023]

PLOT FOR SALE

■ బంపర్ ఆఫర్ రూ. 3,999/-గజం @ రాజాపేట్, యాద్రాద్రి. DTCP అప్రూవ్ లేఅవుట్, EMI సౌకర్యం కలదు. ఫోన్ : 7730884948 [HA-793359]

■ కంపెని డైరెక్ట్ సేల్ (బెస్ట్ ప్రైస్) 14 బ్యాలన్స్ HMDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్లు 150-800 Sq. @ BB నగర్ టౌన్, 100' సిటీ బస్సు రోడ్డు ఫేసింగ్ M/r మెట్రో, AIIMS, ఫోన్ : 9949912266 [H-A10836]

■ గజం కేవలం 3000/- మాత్రమే, మీ పెట్టుబడి పదింతలు అయ్యే అవకాశం రామోజీ ఫిలింసిటీ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్ : 8919577389 [H-193305]

■ మీ బడ్జెట్‌లో 126ఎకరాల DTCP అప్రూవ్ 30 నెలల వాయిదా పద్ధతిలో ప్లాట్ తీసుకున్న వారికి 2 గ్రాం గోల్డ్ ఫ్రీ. బుకింగ్ అమౌంట్ 36వేలు. Ph: 6309771255 [H-793461]

■ గజం కేవలం 620/- రూ: మాత్రమే, ఎర్రచందనం, ఫార్మ్‌ల్యాండ్స్, తక్కువ పెట్టుబడి అత్యధిక రాబడి ప్రకాశం కనిగిరి హైవేకు దగ్గర 9700676899, 9966459184 [H-781286]

■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193309]

■ ఊటీ (ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. Ph: 9500108888 [HA-30434]

■ Fortune Butterfly City ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర కడ్తాల్ & ఆమన్‌గల్ D.T.C.P. RERA ఓపెన్ ప్లాట్స్ గజం ॥ 6500/-, 11,500/-, 12,500/- Reasale ప్లాట్స్ కలవు ✆ 84649 23343 [B-788043]

■ 200 Sq. yds W/F, open plot for Sale at Cheryal Village, Keesara Mandal, 300 Mtrs from Keesara ORR. Ph: 9866447712. [H-189428]

■ Patigadda Secunderabad 200sq yards 36x50 useful for commercial or Residencial clear title, Registered documents for sale 9849090378 [H-788329]

■ Manikonda Panchavati Colony Semi-Commercial 400 Sq. Yards N/F Plot & 300 Sq. Yards Residential East & South Corner Plot for Sale. Contact : (9AM - 10PM) Ph: 9246546336. [HA-4272]

■ Peerzadiguda, Sri Sai Krishna Cly, behind Aurora Engineering college, Plot No. 99, 320S/Y, W/F, Ph: 9848240991 [HA-95221]

■ Farm Plots Sale @ balanagar, Bangalore highway 302, 605 sq.yds price @3500/- Residential zone DTCP norms With plantation, Ph:7095112131 [HA-30566]

■ 267 Sq. Yds Each, 2 Plots N/F 30 Ft. Road Facing Clear Title in Krishna Nagar, Moulali, Per Sq. Yd. 75,000/- Neg. Ph: 9390261186 [H-788308]

PROPERTY FOR SALE

■ Lunger house main Road Hyd, 760 sft 5 Sheterrs, Regular Rental Income from ATM and Post Office for Sale, Ph: 9000456378 [H-788328]

RENTAL WANTED

■ Wanted Agriculture land for 10 yrs/more on lease Agreement. 10km Shameerpet Surrounding. Ph: 7731856840 [HA-95220]

TO-LET

■ 3BHK, 2nd & 3rd Floor 1300 Sft Opp: Ravindra Bharati School, NGO's Colony, Vanasthali puram Call : 9849738694, 9700006495 [H-189609]

Services

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788377]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ స్త్రీ/పు॥ ఎవరైనా పెట్టుబడి లేని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రూ. 50వే నుండి 1లక్షపైన పొందండి ఫ్రీ ట్రైనింగ్ (స్టైఫండ్) ఇవ్వబడును. Ph: 7799195959 [H-788330]

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీలో హోమ్‌ఫుడ్ కిచెన్ని ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై. Ph: 6309527444 [H-193256]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11773]

■ మా బిజినెస్‌లో ప్రతి 45రోజులకి 10లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీరిటర్న్స్. Ph: 9381867282 [HA-14766]

■ బ్యాంక్,ప్రైవేట్ సంస్థలలోతాకట్టుపెట్టిన బంగారంను మా డబ్బుతో విడిపించి ఇతర సంస్థలలో తక్కువ(80పైసలు)వడ్డీకి,ఎక్కువగ్రాము (4500) రేటుకు తాకట్టు పెట్టించబడును.8977044454. [T-764086]

■ Running Burger/ Vadapav Store for Sale @ kondapur daily sale 20k Contact: 9959998092 [HA-29562]

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును.✆ 92814 52830, 92814 52840 [B-1068124]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11762]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Thomas Latha Aduri D/o. Aduri Joji Reddy R/o.: 4-3-83, Don Bosco Nagar Himayath Sagar Road Bandlaguda Jagir Rajenderanagar (M) Ranga Reddy (D) T.S. - 500086 Change my name as "Challa Latha" [H-781289]

■ I, Indraja Thurkapally D/o. Rama Narasaiah R/o. H.No. 22-36/4/13, Nandamuri Nagar, Near PS. Under Jawahar Nagar, Kapra, Hyd-500087, T.S. Changed my name as CHINTAKINDI RAMYA, W/O. CH. RAMAKRISHNA [H-793462]

■ I, Balaparri Balaraju, S/o. Balaparri Hanumanthu, R/o. H.No. 3-379, Suraram Colony, Quthbullapur Mandal, Medchal - Malkajgiri Dist. My name is wrongly mentioned in my Passport No. Y9212494 as Balaparri Balraju. My Correct name as per my Aadhaar is Balaparri Balaraju for all future purposes. [H-189339]

■ I, Alluri Chandra W/o. Alluri Ravi Varma, 44 years R/o. Plot No. 18, Parvathi Nagar, Near Dr. A. S. Rao Nagar, ECIL Post Hyderabad-500062, As per affidavit my Name Changed from Dantuluri Chandra Raju (Before Marriage Name) to Alluri Chandra (After Marriage Name) for all Records purpose. [H-793464]

■ I, Madhava Reddy Raja Shekar Reddy S/o. Janardhan Reddy Madhava Reddy R/o. H.No. 8-3-169-60-477, Indira Nagar, Borabanda Hyd, Changed Me & My Father Mother Surname "Madhava Raja Shekar Reddy S/o. Janardhan Reddy Madhava To Madhavareddy Raja Shekar Reddy S/o. Madhava Reddy Janardhan Reddy & Madhavareddy Hemalatha" [H-193218]

■ I, Ishawari Govind Shah W/o. Govind Das Shah, R/o. 1-10-397, A104, Lakeview Mirra Resi, Brahmanwadi, Begumpet, Hyd-16, T.S. Changed my name as Eshwariben Shah (Affidavit No. 31AA 807915 Dt. 06-10-2023) [H-189340]

■ I, Vijayprasad Ranga Rao Venigalla S/o. Ranga Rao Venigalla R/o. 16-2-Slipa/Ext/31, Silpa Avenue Extn., HyderNagar, Miyapur, Medchal - Malkajgiri, Telangana - 500049 has changed my name to Vijayprasad Venigalla. [H-193312]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189498]

■ వంట, ఇంటి పని, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును. 20-40సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ 6309807798, 9121099519 [H-788385]

■ శ్రీరామ ఓల్డ్ ఏజ్‌హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ పక్షవాతంతో మంచాన వున్న ముసలివారికి, పేషెంట్లను మా హోమ్‌లో చేర్చుకోబడును 24గం. మీఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు (కేర్ టేకర్) స్త్రీ&పు॥ లను పంపబడును. 8019779801, 9493725800 [HA-550]

Wanted

■ రిసెప్షనిస్ట్ టెలికాలర్స్, డాటా ఎంట్రీ వీడియో ఎడిటింగ్ వెబ్ డిజైనింగ్, న్యూస్ రీడింగ్, యాంకర్లు హెల్పర్స్ ఆయాలు డ్రైవర్లు జీ. 10-20K ఫ్రీ రూం, మీల్స్. ఫోన్ : 9505261777 [H-788331]

■ మానస్ ట్యాంక్ (విజయనగర్ కాలనీ) (సాయంత్రం షిఫ్ట్ 5 నుండి రాత్రి 11 వరకు) నర్స్/ఫీజియోథెరపిస్ట్ (స్త్రీలు) యొక్క "అత్యవసర అవసరం". సంప్ర: At Neoliva Multi-Speciality Clinic. ఫోన్: 7875817876, 8374008596 [H-781291]

■ షెఫ్స్ ఆపరేటర్స్ మరియు హెల్పర్స్ Only జెంట్స్ కావలెను. Age: 18-40 సం॥లోపు, సికింద్రాబాద్, సంప్ర : 9705575608, 8886024602 [H-189341]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788833]

■ మెస్‌లో పనిచేయుటకు సప్లయర్స్ కావలెను మంచి జీతం+ వసతి + సౌకర్యం కలదు. సంప్ర: 8367679977, 9848454499 [H-193311]

■ సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. ఫర్నిచర్ షోరూమ్‌లో పనిచేయుట కొరకు ఇంటర్ or డిగ్రీ, మంచి జీతం 28 రోజులు ట్రైనింగ్ ఇవ్వబడును. తెలుగు మాట్లాడు వారు సంప్ర: 9849533221 [H-788690]

■ భారతదేశంలోనే Real Estate రంగంలో ప్రథమ స్థానంలో గల కార్పొరేషన్ సంస్థకు Manager's కావలెను, 1-2lacs సంపాదన, Contact: GVReddy Ph: 9491337309 [H-788327]

■ నాచారం AS రావ్ నగర్ మదినగూడ ఏరియాలో ప్రముఖ ఎలక్ట్రానిక్ స్టోర్ కొరకు హెల్పర్స్ (జెంట్స్) కావలెను. 9 గం. డ్యూటీ 4 వీక్లీ ఆఫ్స్ + ESI+PF+ మంచిజీతం సంప్ర: 9032153413 [H-788691]

■ మల్కాజిగిరిలో జ్యూట్/ కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెల నెలా జీతం+ బస్ పాస్. ఫోన్ : 9959430726 [H-95158]

■ మెన్స్ టైలర్స్ కావలెను. ప్రముఖ టైలర్ షాప్‌లో పనిచేయుటకు అనుభవంగల ప్యాంట్ మేకర్స్, న్యూమలక్‌పేట్ మెయిన్‌రోడ్. రూ॥ 440/-, & హెల్పర్స్ కావలెను. ఫోన్ : 8106293959 [H-189607]

■ శంషాబాద్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్, ఆయమ్మ, వార్డ్ బాయ్స్ & సెక్యూరిటీ గార్డ్స్ (అనుభవం ఉన్న / లేకున్న) వెంటనే కావలెను. జీతం : 10k-15k, ఫోన్ : 6301439731, 9885692860 [H-193253]

■ హైదరాబాద్ లో ఇంటిపని, వంటపనికి & వృద్ధులను, పిల్లలను చూసుకొనుటకు 9am to 6pm & 24 గం॥ స్త్రీలు మాత్రమే అర్జెంటుగా కావలెను. జీతం: 15వేలు, సంప్ర: 9885159897 [H-193213]

■ USA గ్రూప్ వీసా స్టార్ట్ అయినది మరియు అమెరికాలో పనిచేయుటకు నానీలు వీసా ఉన్న వారు కావలెను. సంప్రదించండి : 6304951226 [H-189603]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788372]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11760]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 18K. Ph: 9640400073/ 9848571888 [HA-189337]

■ Realestate రంగంలో Work చేయటానికి Agents (Part/Full Time) కావలెను. Earn One Lakh Above Monthly. Ph: 8919833729/ 9867311198 [HA-3394]

■ ఆఫీసులో వర్క్ చేయుటకు స్త్రీలు కావలెను. తెలుగు, హిందీ రావలెను పార్ట్/ఫుల్ టైం కలదు మలక్ పేట్ టీవీ టవర్. Ph: 9505297995 [H-193255]

■ రాఘవి హోంకేర్ సర్వీస్ Govt Reg. పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, ANM, GNM, నర్సులు స్త్రీ/పు కా.జీ: 15-45 వేలు రూం + ఫుడ్ ఫ్రీ. సంప్ర: 8977842502 [HA-788830]

■ జంటనగరాలలో LIC అడ్వైజర్స్ కావలెను. కనీసం అర్హత 10th పాస్. కమీషన్ & కారు, ఇల్లు ఇంకెన్నో లాభాలు. లిమిట్ లేని ఆదాయం. సంప్రదించండి. Ph: 8919954217 [HA-553]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 6281208600, 6281208656 [B-1068136]

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837 [B-1068125]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అడ్మిన్స్, టీమ్‌లీడర్స్, మేనేజర్లు, అకౌంటెంట్స్, సూపర్ వైజర్స్ 10th ఆపైన చదివిన 20-50 సం. కలిగిన M/F కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. VRS, Ex. ఆర్మీ వారికి ప్రాధాన్యత ✆ 94413 81122, 94408 41122 [B-1206746]

EXCITING OPPORTUNITY !
WE ARE HIRING !
BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-45206109

■ అన్‌లోడర్స్ హెల్పర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, వ:20-40 yrs మంచిజీతం+ బోనస్+ ఇన్సెంటీవ్స్+ ESI & PF కలవు. ✆ 9100028528, 7396128206 [G-1145]

■ ప్రకృతి ఇన్ ఫ్రా, హైదరాబాద్ బ్రాంచ్ నందు పనిచేయుటకు, టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ లీడర్స్, సోషియల్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ చేయువారు కావలెను. Add: Flat No.301, Alacazar Plaza & Towers, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana-500034, Land mark: Above Neeru's Emporio, ✆ 99669 27333. [T-4642]

■ SL హోం కేర్ వైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకు నర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను.ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ Wanted channel partners for a Reputed Construction Company to Promote Villas, apartments and open plots Call: 9848195491 [H-781290]

■ Wanted Experienced Male Candidates for AutoCAD, Digital Marketing & Car Drivers for reputed RealEstate Company near Mehdipatnam, Hyd, Handsome Salary. Contact: 9000826500. [HA-228]

■ Wanted Tell Callers and front Office only Females @Uppal Bhagath Cont: 7731941111/ 8499906777. [HA-95253]

■ Dhurya Forex PVT LTD Required: Accounts & Admin Executives fresh/Exp. (0-2yrs) Salary 20K Qly : BCom Computer, MBA, MCom, Mail Id: dhuryafx@gmail.com Ph: 7416493174 [H-193217]

■ Wanted Watchmen - Come Driver Married Rs 15000/- Free Accommodation at TNGOs Colony, Gachibowli. Ph: 8374511144 [HA-551]

■ Wanted Female Tele Callers for Reputed Health: Insurance co. Salary 10K-12K Near Yousufguda, Secundrabad. Call: 8885045450 [H-189608]

■ Urgently Wanted Beautician, Hairstylist & Makeup artist. Experience 3 to 4 yrs for the New Salon & Spa (D Belle Lounge) at TNGos Cly, Phase 1, Gachibowli, Resumes to Ph: 9704473052, 6305953610 [HA-549]

■ Excelero Fintech Pvt. Ltd. Urgent Req. Telecallers/ CRO Inbound Process (15K-25K) & Backend Operations (15k-25k) min exp 3 yrs. Ameerpet. Ph : 9581089581 [H-193212]

■ Marketing executive required for Rampally office Bank Home Loans Property Sales & Purchase. Salary Fixed. Ph : 7330760505, 7674840506 [HA-30420]

■ Wanted Telecallers, Marketing Associates, Marketing Managers for a Realestate Co. Sainikpuri, Ph: 9652440177, 9032151238. [H-189599]

■ Requires Teachers for Lower & Higher Classes for All Subjects & PET, St. Mary's High School RD No. 2, Madhura Nagar, Neredmet X Road, Cont : 9908225151, 040-42215151 [Y-784274]

FACULTY TEACHERS

■ Wanted Teachers English & Maths for I to V & School Incharge, Sri Vasavi High School, Chintal Basthi, Ph: 9866620754 [H-189421]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ నెం.0891-2957045. ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్-కమ్-ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

ఆర్.పి./72/2018లో ఒ.ఎ./393/2016

1. [illegible] ఓ.ఎ.నెం. 393/2016 [illegible] 1993 [illegible] 19(22) [illegible] 22-01-2018న [illegible]

2. [illegible] రూ॥ 1,06,66,069.00 పైసలు [illegible] ఆర్.పి.నెం.72/2018 [illegible]

(CD 1) [illegible]

(CD 2) [illegible] డోర్ నెం. 5-76 [illegible]

(CD 3) [illegible] 2-23 [illegible]

(CD 4) [illegible] 20-105/1 B [illegible]

(CD 5) [illegible] డి.నెం.21-18-27/1 [illegible]

3. [illegible] రూ॥ 2,99,22,532.00 (తేది. 31 12 2022 [illegible]) తేది.31-12-2022 [illegible]

4. [illegible] https://www.bankeauctions.com [illegible]

బిడ్స్ స్వీకరించుటకు ఆఖరి తేది : 09-11-2023 (సా॥ 4.00 గం॥లకు), వేలం తేది : 13-11-2023

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం & ప్లాట్ నెం.	రిజర్వుధర రూ॥	ధరావతు రూ॥	బిడ్ పెంపుదల రూ॥	వేలం సమయం*
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.1	ప్లాట్ నెం. 403 నుండి 409 వరకు 1400 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 410లో 192 చ॥గ॥లు మొత్తం 1593 చ॥గ॥లు	45,87,800/-	4,58,780/-	50,000/-	ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.2	ప్లాట్ నెంబర్లు 1,2, 411 నుండి 417 వరకు 2181 చ॥గ॥లు	62,81,300/-	6,28,130/-	50,000/-	
షెడ్యూలు -బి యొక్క ఐటమ్ నెం.3	ప్లాట్ నెంబర్లు 313 నుండి 322, 342 నుండి 351 వరకు 4266 చ॥గ॥లు	1,22,86,000/-	12,28,600/-	1,00,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.1	533.32 చ॥గ॥లు (ప్లాట్ నెం. 189/సి, 190/సి)	57,59,800/-	5,75,980/-	50,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.2	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 192/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.3	266.66 చ॥గ॥లు (ప్లాట్ నెం. 260/సి)	28,79,900/-	2,87,990/-	25,000/-	
షెడ్యూలు -సి యొక్క ఐటమ్ నెం.4	ప్లాట్‌నెంబర్లు 252 నుండి 256, 263 నుండి 267 లో 2666.66 చ॥గ॥లు	2,87,99,900/-	28,79,990/-	1,00,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.1	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 213/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.2	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 214/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.3	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 215/2010)	7,62,300/-	76,230/-	10,000/-	
షెడ్యూలు -డి యొక్క ఐటమ్ నెం.4	1210 చ॥గ॥లు లేదా ఎకరా 0-10 గుంటలు (దస్తావేజు నెం. 216/2010)	7,62,300/-	76,230/-	10,000/-	

* ఇ-వేలం సమయం : [illegible]

5. [illegible] https://www.bankeauctions.com [illegible] M/s. C1 India Pvt. Ltd. [illegible] 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com

6. [illegible] https://www.bankeauctions.com [illegible]

7. [illegible] RTGS/NEFT/Funds [illegible] 09344915010026, [illegible] IFSC కోడ్ IBKL0000094 [illegible] 10-11-2023 సా॥ 04.00 [illegible]

[illegible]

4వ ప్రతివాది శ్రీ [illegible] దస్తావేజు నెం. 214/2010, [illegible]

4వ ప్రతివాది శ్రీ [illegible] దస్తావేజు నెం. 215/2010, [illegible]

4వ ప్రతివాది శ్రీ [illegible] దస్తావేజు నెం. 216/2010, [illegible]

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 21 సెప్టెంబర్, 2023న జారీచేయడమైనది.)

(డి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. [illegible])
రికవరీ అధికారి-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం
